

2 లో

## మిడ్ మానేరు నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: చెన్నమనేని వికాస్

- రూ.5.04 లక్షల పరిహారం వెంటనే చెల్లించాలి: బీజేపీ డిమాండ్- సిఎం రేవంత్ రెడ్డి పర్యటన వేళ ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలి- మిడ్ మానేరు నిర్వాసితుల ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి


# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శనివారం 26 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:12




# భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

▶▶ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నేరుగా నష్టపరిహారం చెల్లింపు

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్- 25 ప్రజా జ్యోతి:** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఎన్టీపీసి, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో జరుగుతున్న భూసేకరణతో పాటు, జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణ నిమిత్తం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా బాధితులకే నష్టపరిహారం అందుతుందని, ఎవరైనా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

- మిగతా 2 లో

## పకడ్బందీగా విచారణ నిందితునికి జీవితాంతం

# కఠిన కారాగార శిక్ష

## - ఏసిపి గజ్జి కృష్ణ ను అభినందించిన డిసిపి రామ్ రెడ్డి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** సభ్య సమాజం తలదించుకునేలా ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టు జీవితాంతం కఠిన కారాగార శిక్ష విధించింది. బీహార్‌కు చెందిన వినోద్ మాజి (28)కి న్యాయమూర్తి కె. స్వప్నరాణి ఈ తీర్పు వెలువరించారు. నిందితుడికి రూ.28 వేల జరిమానా విధించడంతోపాటు మృతిచెందిన బాలిక తల్లిదండ్రులకు రూ.3 లక్షల పరిహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించారు.

మిగతా 2 లో

# భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మొదటిపేజీ తరువాయి

రామగుండం, ఎన్టీపీసి, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థకు సంబంధించిన భూసేకరణ జరుగుతుండగా, జిల్లాలో వివిధ ప్రాంతాలలో కొత్త జాతీయ రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణం కోసం భూములు సేకరిస్తుండగా, కొంతమంది దళారులు, మధ్యవర్తులు ప్రవేశించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మిస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.భూమి కోల్పోతున్న బాధితులు ఎవరూ ఇలాంటి దళారులు, మధ్యవర్తుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రావాల్సిన నష్టపరిహారాన్ని ప్రభుత్వ అధికారులే నేరుగా బాధితులకు తెలియజేసి అందజేస్తారని, పరిశ్రమలు, సింగరేణితో పాటు నేషనల్ హైవేస్, రైల్వే భూసేకరణ విషయాలలోనూ మధ్యవర్తులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, మోసపూరితంగా వ్యవహరించినా వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని, అనధికార వ్యక్తులను నమ్మి మోసపోవద్దు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పకడ్బందీగా విచారణ నిందితునికి జీవితాంతం కఠిన కారాగార శిక్ష

మొదటిపేజీ తరువాయి






## రైస్‌మిల్లులో దారుణం

పోలీసుల వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన బాలిక తల్లిదండ్రులు ఉపాధి కోసం 2024 జూన్ 2న సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని మమతా రైస్‌మిల్లుకు వచ్చారు. మిల్లు యాజమాన్యం కేటాయించిన గదిలో ఉంటూ కూలి పనులు చేసేవారు. జూన్ 13 రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కుటుంబ సభ్యులు గది ముందు వరండాలో నిద్రించారు. ఆ సమయంలో నిందితుడు వినోద్ మాజి ఆరేళ్ల బాలికను నిద్రిస్తున్న సమయంలో ఎత్తుకెళ్లి రైస్‌మిల్లు వెనుక వైపు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ బాలికపై అత్యాచారం చేసి అనంతరం గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.సీసీ కెమెరాలు.. సాంకేతిక ఆధారాలతో ఛేదనబాలిక కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, ఇతర కూలీలు రాత్రంతా చుట్టుపక్కల గాలించారు. మరుసటి రోజు జూన్ 14న రైస్‌మిల్లు వెనుక బాలిక మృతదేహం లభ్యమైంది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో అప్పటి సుల్తానాబాద్ ఎస్ హెచ్ ఓ ఎస్ఐ సీహెచ్. శ్రవణ్‌కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి కేసు నమోదు చేశారు. దర్యాప్తు బాధ్యతలను ఏసీపీ గజ్జి కృష్ణ చేపట్టారు.ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, భౌతిక సాక్ష్యాలను సేకరించారు. అనుమానితులను విచారించి, సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసి నిందితుడిని గుర్తించారు. నేరం జరిగిన మరుసటి రోజే జూన్ 14 రాత్రి సుమారు 9.50 గంటలకు సుల్తానాబాద్ బస్టాండ్ నుంచి బీహార్‌కు పారిపోతుండగా వినోద్ మాజిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేర సమయంలో అతడు ధరించిన ప్యాంటును కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## 30 రోజుల్లో చార్జిషీట్

కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసిన ఏసీపీ గజ్జి కృష్ణ కేవలం 30 రోజుల్లోనే కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. దీంతో జీవితాంతం కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 28 వేల జరిమానా విధించింది.

## ఏసీపీ గజ్జి కృష్ణకు ప్రత్యేక అభినందనలు

కేసులో పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, కీలకమైన భౌతిక, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఏసీపీ గజ్జి కృష్ణను న్యాయమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా వాదనలు వినిపించారు.

## పోలీసు అధికారులకు సీపీ ప్రశంసలు

పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పర్యవేక్షణలో, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు, కోర్టు విచారణలో పోలీసులు సమన్వయంతో పనిచేశారు. సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, సుల్తానాబాద్ ఎస్ఐ పి. చంద్రకుమార్, కోర్టు కానిస్టేబుల్, లైజన్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది కేసు విచారణలో సహకరించారు. వారి సేవలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.
చిన్నారులపై లైంగిక దాడులు, హత్యలకు పాల్పడే వారికి చట్టపరమైన పరిణామాలు తప్పవనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసిందని పోలీసులు పేర్కొన్నారు.

# మిడ్ మానేరు నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: - చెన్నమనేని వికాస్

మొదటిపేజీ తరువాయి

వేములవాడ,సెప్టెంబర్,25:ప్రజాజ్యోతి.

ఈనెల30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసిత కుటుంబానికి రూ. 5,04,000 పరిహారాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఉపాధి కల్పన హామీతో పాటు నిర్వాసితుల పెండింగ్ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంతమంది నిర్వాసితులకు ఇళ్లు మంజూరు చేశారు, ఎంతమంది నిర్మించుకున్నారనే వివరాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బ్యాంకులు, ఇతర చోట్ల అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న నిర్వాసితులను ఆదుకోవాలన్నారు. మూడేళ్లు గడిచినా సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయని, ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి నిర్వాసితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వేములవాడ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్, సురువు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు ఎరుగొక్కుల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, ఇతర మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**ముస్తాబాద్: సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ.. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేసి, ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ వంటి గొప్ప సిద్ధాంతాలను సమాజానికి అందించారని కొనియాడారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ఆయన ఆశయమని పేర్కొన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఉజ్వల, జనధన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన వంటి పథకాల ద్వారా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. “సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్” స్ఫూర్తితో ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేయడమే దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నిజమైన నివాళి అని అన్నారు. 2047 నాటికి ఆత్మనిర్భర్, సమృద్ధ, సమర్థ, సంపన్న భారత నిర్మాణానికి ప్రతి బీజేపీ కార్యకర్త క్రమశిక్షణతో, నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లరపు సంతోష్ రెడ్డి, మెరుగు అంజగౌడ్, గోపి, జిల్లెల్ల మల్లేశం, బాధ నరేష్, కోలా కృష్ణ, ధీటి సత్యం, మార్గాల వేణుగోపాల్, వినయ్, యాదగిరి, ప్రవీణ్, ఒరగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## “డాజిల్“ స్టోర్‌ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,సెప్టెంబర్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడపట్టణంలోనిసెకండ్ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డాజిల్ స్టోర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్, పుల్కం రాజు అనంత రం స్టోర్‌ను నిర్వాహకులు అ నిల్, వెంకటేష్‌లకుశుభాకాంక్షలుతెలిపారు...వేములవాడ పట్టణంలో నూ తన వ్యాపార సంస్థలు ప్రారం భం కావడం స్థానికంగా వ్యాపా ర,ఉపాధి అవకాశాల విస్తరణ కుదోహదపడుతుందనిచైర్మన్,పుల్కం రాజు అన్నారు....ప్రజలకు నాణ్యమైన సేవలు, ఉత్పత్తులను అందిస్తూ డాజిల్ స్టోర్ మంచి ఆదరణపొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమం లోవేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి. రాజు, కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:**



ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర అధ్యక్షతన జిల్లా ఫార్మసిస్టుల బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ వై. పవిత్ర కేక్ కట్ చేసి ఫార్మసిస్టులకు ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఫార్మసీ రంగం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఫార్మసిస్టు తన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ముందువరుసలో ఉంటారని అన్నారు. ఫార్మసిస్టుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వైద్యుడి అనంతరం ప్రతి వ్యాధిగ్రస్తుడి ఆరోగ్యం, ప్రాణాలను కాపాడడంలో ఫార్మసిస్టు కీలక పాత్ర పోషిస్తారని, ఫార్మసిస్టుగా పనిచేస్తున్నందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని తెలిపారు. అనంతరం ఫార్మసీ ఆఫీసర్ల బృందం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్రను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ లక్ష్మీ భవాని, డాక్టర్ సంజనేష్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్లు రజిత, అరుణ, సదాశంకర్, ప్రభాకర్ తదితరులు, ఆరోగ్య విద్యా బోధకులు మధుసూదన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులపైకి దూసుకొచ్చిన కారు ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు

**కరీంనగర్, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి):**





గణేష్ నిమజ్జనం బందోబస్తులో భాగంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులపైకి కారు దూసుకొచ్చింది. ఆదర్శనగర్ బోర్డు వద్ద శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. కరీంనగర్ త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు శివకుమార్,రాజరత్నం ద్విచక్రవాహనంపై ట్రాఫిక్ మళ్లింపు విధులు నిర్వహిస్తుండగా చొప్పదండి వైపు వెళ్తున్న టీఎస్ 11 ఈఎల్ 8787 నంబరు గల హ్యుందాయ్ క్రెటా వారి వాహనాన్ని ఢీకొట్టింది. కారు ఢీకొట్టడంతో ఇద్దరు కానిస్టేబుళ్లు రోడ్డుపై పడిపోయారు. వారి తల,కాళ్లకు గాయాలై రక్తస్రావమైంది. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారు నడుపుతున్న గాసికంటి అరవింద్‌కు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో మద్యం ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు,

# ఏకాత్మ మానవ వాద సిద్ధాంతాన్ని అందించిన పండిట్ దీన్ దయాల్



**చొప్పదండి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసే ఏకాత్మ మానవవాద సిద్దాంతాన్ని ప్రపంచానికి అందించారని జిల్లా బిజెపి కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేశారని పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నాటి భారతీయ జనసంఘ్ నుండి నేటి బిజెపి వరకు ఆయన ఏకాత్మ మానవవాదం సిద్దాంతం ఆధారంగా ఆత్మనిర్భర్, అంత్యోదయ భావనలతో పథకాలు రూపకల్పన చేసి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని వివరించారు. దీన్ దయాల్ సిద్ధాంతాల ఆధారంగా ప్రస్తుతం స్వశక్తి, స్వదేశీ స్వాభిమానం,స్వావలంబనలతో భారతదేశం ఆర్థిక శక్తి ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశం కోసం ప్రజా సేవ కోసం తన సర్వస్వాన్ని అంకితం చేసిన మహనీయుడని, ఆయన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పని చేయాలని చెప్పారు.కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కుమార్, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశ్, మాజీ అధ్యక్షుడు ప్రశాంత్, బిజెవైయం పట్టణ అధ్యక్షుడు సంపత్,నాయకులు వెంకటరమణ, రామకృష్ణ, రాజారాం, తిరుపతి, రాజేందర్, రాకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘ సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత

## - మాజీ సెక్రటరీ మామిడాల అశోక్ కుమార్ మృతికి సంతాపం

## - సర్వ సభ్య సమావేశంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్





**మంథని, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని కార్యాలయంలో 89 సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, రైతులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వంటి వివిధ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన సహకారం అందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి చెందితే సభ్యులు, రైతులకు మరిన్ని ప్రయోజనాలు అందే అవకాశం ఉంటుందని, అందుకు పాలకవర్గం, సిబ్బంది, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంఘం ద్వారా గత రబీ సీజన్ లో ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 36 కేంద్రాలు నిర్వహించి 5,05,585 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలో, రాష్ట్రంలో ప్రథమ స్థానం లో నిలిచామని అన్నారు. అంతే కాకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్, సహకార అధికారి సహకారంతో గుంజపడుగు శివారు లో రూ.3.40 కోట్లతో పిఎం కుసుమ్ ద్వారా సౌర విద్యుత్ ను ప్రోత్సహించేందుకు సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. తద్వారా సంఘానికి రూ.51 లక్షల ఆదాయం సమకూరనుందని అన్నారు. ఈ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు, గోనె సంచుల సమస్య రాకుండా తగు చర్యలు చేపడుతున్నామని, ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పూర్తి జవాబుదారి తనంగా వ్యవహరిస్తామని, రైతుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపడుతామని అన్నారు. గత సీజన్ లో జరిగిన ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు. ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతుల కు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్ళు చేపడుతున్నామని అన్నారు. టీజీఈఆర్సి సలహాదారు శశి భూషణ్ కాచే మాట్లాడుతూ స్వాతంత్ర్య, సహకార ఉద్యమ కాలంలో కొంత మంది వ్యక్తులు తమ ఆస్తులు, డబ్బులు దారాదత్తం చేసి సంస్థలను కాపాడుకున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మెట్ పల్లి, వావిలాల చేనేత సహకార సంఘాలు కాల గమనం లో నిర్వహణ లోపాల మూలంగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి వారు చేపట్టిన రుణ మాఫి లాంటి సంస్కరణల వల్ల రైతుల రుణాలు మాఫీ అయ్యాయని, సకాలం లో రుణాలు చెల్లించిన వారికి రూ.5 వేల ఇన్సెంటివ్ అందిచారని గుర్తు చేశారు. తద్వారా రైతులకు ఆర్థిక భరోసా అందటం తో పాటు సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకో గలిగాయని అన్నారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య సంఘ జమ ఖర్చులు పట్టిక చదివి వినిపించారు. అలాగే సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సమాధానాలు ఇచ్చారు. ముందుగా సంఘ మాజీ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ అకాల మృతి కి సంతాప



సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచులు తోటపల్లి పోచయ్య, సంగెం సరోజన- గట్టయ్య, న్యాతరి లతా-శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, సంధ్య-భానేష్, జాడి రామస్వామి, సంఘ మాజీ డైరెక్టర్ ఇనుముల సతీష్, సభ్యులు, రైతులు, సంఘ సిబ్బంది, పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ, హక్కులపై విస్తృత అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సందర్భంగా

## వారోత్సవాల ఎల్డర్ గైడ్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ - 25 ప్రజా జ్యోతి;**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా, జిల్లాలోని వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ, వారి హక్కులకు సంబంధించిన పోస్టర్లు, "ఎల్డర్ గైడ్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలెక్టరేట్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయోవృద్ధుల సంక్షేమ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి, పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలిఅంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంరక్షణ, భద్రత, సంక్షేమం, చట్టబద్ధమైన హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వృద్ధులను గౌరవంగా చూసుకోవడం, వారి అవసరాలను గుర్తించి తగిన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.వృద్ధుల హక్కుల పరిరక్షణకు సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ సమన్వయంతో కృషి చేయాలని, వృద్ధులకు అవసరమైన సేవలు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను అందరికీ చేరవేసేలా ఈ 'ఎల్డర్ గైడ్' ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

**ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ**

సూపరింటెండెంట్ రాజయ్య, పెద్దపల్లి టాస్క్ అధికారి కౌసల్య , ఫీల్డ్



రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్ జీవన్ రాజు, సుల్తానాబాద్ ఓల్డ్ ఏజ్ హోం అధ్యక్షులు సతీష్ ఆఫీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణే ధ్యేయం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష- స్థానిక యువత కోసం లోకల్ జాబ్స్ పాటు వర్క్ ఫ్రమ్ హోమ్

## - ఉద్యోగ అవకాశాలపై టాస్క్, డీట్, వివిధ సంస్థల ప్రతినిధులతో సమీక్ష

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:**

జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ, స్థానిక యువతకు మెరుగైన ఉపాధి, నైపుణ్య శిక్షణ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలిసూచించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్, ఇండస్ట్రీ, ఎంగేజ్‌మెంట్" అంశంపై వివిధ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రత్యేక సమీక్షా నిర్వహించారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,,, జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక ఉపాధి ఉద్యోగాలు, అర్హతలు, శిక్షణ, జీతం శ్రేణి, ఆశించిన ఉద్యోగాల గురించి చర్చించారు.విద్యార్థులకు డేటా అనలిస్ట్ ప్లేస్‌మెంట్, శిక్షణ నిరుద్యోగులకు అందించాలని, ఉద్యోగ అవకాశాలు, జీతం, భవిష్యత్ అవకాశాలు, విద్యార్థుల అప్‌స్కిల్లింగ్ అవసరాలపై శిక్షణ పెంపొందించేలా నిరుద్యోగులకు ప్రత్యేక చొరవ కలిగి ఉండేలా టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణను అందించాలని తెలిపారు.పదవ తరగతి , ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సైతం ఉపాధి కల్పించేలా బ్యాంకింగ్ బేసిక్ లెవెల్స్, హెల్త్ కేర్ అసిస్టెంట్, పేషెంట్ కేర్ జాబ్స్, ప్రొడక్ట్ డిజైన్, రిటైల్ మార్కెట్లో సేల్స్ వంటి రంగాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు.బాలికలు,మహిళల కోసం ప్రత్యేక గర్ల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ప్రమోషన్స్ కల్పించేలా 30 రోజుల స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ఆదేశించారు.నియామక డ్రైవ్ నిర్వహించే సాధ్యసాధ్యాలపై చర్చించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించి తగిన సంఖ్యలో యువత సిద్ధమయ్యాక డ్రైవ్ నిర్వహించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.టాస్క్ ఇంటర్ ద్వారా ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించే అవకాశంపై చర్చించి, అవసరమైన బ్యాచ్, విద్యార్థుల ప్రొఫైల్, అర్హత, ఉపాధి అవకాశాలు,ఏర్పాటు ,ఆసక్తిగల స్టార్టప్‌ల గురించి పలు సూచనలు చేశారు.స్థానిక యువతకు వర్క్-ఫ్రమ్-హోమ్ ఉపాధి అవకాశాలు, సోలార్, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అవకాశంపై ,ఐటీ,సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు, బేసిక్-టు-మోడరేట్ స్థాయి



**ఐటీ ,ఉపాధి అవకాశాలపై సమీక్షించారు.**

అనంతరం పెద్దపల్లి టాస్క్ సెంటర్లో శిక్షణ పొంది ఐసిఐసిఐ బ్యాంక్ లో సీనియర్ ఆఫీసర్ గ్రేడ్‌లో 'రిలేషన్‌షిప్ మేనేజర్' ఉద్యోగం సాధించిన ముస్త్యాల మణిశ్రీ ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ (ఇంచార్జ్) కౌసల్య ,వివిధ కంపెనీల ప్రతినిధులు శ్యామ్, హరిహర్, వంశీ, అర్జున్ , సంబంధిత , అధికారులు పాల్గొన్నారు.

# లడ్డూ వేలంలో సర్పంచ్‌దే పైచేయి..

# రూ.12,016కు దక్కించుకున్న కొమురయ్య

**ధర్మారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో రాయల్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి లడ్డూ వేలంపాట చేపట్టగా గ్రామ సర్పంచ్ బంగుటపు కొమురయ్య రూ.12,016/-కు లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం వినాయకుడిని గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజయ్ పాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, స్వామి రెడ్డి, గంగరెడ్డి,ఎల్లారెడ్డితో పాటు రాయల్ రెడ్డి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సీఎం సభ విజయవంతానికి కృషి చేయాలి

# ఓటమిలోనూ ప్రజల్లోనే ఉన్న విదేశాలకు పారిపోలేదు

# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కొనరావుపేట, సెప్టెంబర్.25(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని దిశ నిర్దేశం చేశారు.. అనంతరం రైతువేదికలో 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మరియు 27 లక్షల విలువ గల 89 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకున్న నాయకులు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి జన సమీకరణ చేపట్టాలని, నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా చూడాలని సూచించారు. జన సమీకరణపై మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందని తెలిపారు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే సుమారు రూ.1,000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తాజాగా మరో సుమారు రూ.250 కోట్లకు సంబంధించిన నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సిరిసిల్లకు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.10 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరయ్యాయని చెప్పారు. కోనరావుపేటకు కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు వివరించారు. ఇవన్నీ ఇప్పటికే కొనసాగుతున్న రూ.1,000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు అదనమని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయానికి రూ.99.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో జిల్లాకు మరో రూ.400500 కోట్ల మేర అదనపు అభివృద్ధి నిధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను



కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

డిసెంబర్ 3వ తేదీ నుంచే బీఆర్ఎస్ పార్టీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన తీరును ప్రజలు గమనించారని, ప్రజలు ఎవరిని ఆదరిస్తున్నారో స్పష్టమవుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని అన్నరు వేములవాడ నిర్మాణం చేసుకొని ఇటీవల ప్రారంభం చేసుకున్న బండ్ పార్క్ పై గతంలో హైదరాబాద్ ట్యాంక్‌బండ్ నిర్మాణంతో పోలుస్తూ సోషల్ మీడియాలో కొందరు పోస్టులు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రచారంపై వెంటనే వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో వేములవాడ రాజన్న ఆలయం ఎలా ఉందో, 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు ఆలయ అభివృద్ధి ఎంతవరకు జరిగిందో ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారూ. ప్రజల మధ్య ఉండకుండా, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేసే విధానానికి భిన్నంగా తాము ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని అన్నారు. తాను నాలుగుసార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజాక్షేత్రాన్ని వీడలేదని,



ప్రజల మధ్యే ఉంటూ చివరకు ఎమ్మెల్యేగా గెలిచానని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పదవిని కేవలం హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించి పనిచేస్తున్నామని తెలిపారు. పదవిని ఎలా ఉపయోగించుకున్నారన్న విషయంలో తమకు, గత పాలకులకు తేడా ఉందని అన్నారు. కోనరావుపేట మండలం నుంచి ఎదిగిన పలువురు నాయకులు ఆ ప్రాంత అభివృద్ధికి ఏమి చేశారో ప్రజలకు వివరించాలని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. కనీసం జూనియర్, మూలవాగు, పెంటవాగులపై వంతెనల నిర్మాణం కూడా గత పాలకుల హయాంలో జరగలేదని, తమ ప్రభుత్వం అవసరమైన చోట్ల బ్రిడ్జిల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. తాను నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలపై పోరాడానని ఆది శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైతే ప్రజలకు దూరంగా వెళ్లిపోవడం తన నైజం కాదన్నారు. గతంలో కవిత, కేసీఆర్ కూడా ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ ,కిసాన్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్లు చేపూరి గంగాధర్ గుప్తా, బొమ్మన భాస్కరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, గొట్టే రుక్మిణి , బండ నరసయ్య యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయిని ప్రభాకర్ రెడ్డి, అప్పల నాగభూషణం, నాగరాజు, వెంకన్న, అజీమ్, సింగిల్ విండో డైరెక్టర్లు ,సర్పంచులు, నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గ్రామ దేవతల పూజారులమైన బైండ్ల

## - కుల వృత్తిదారులకు ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వాలి ... బైండ్ల సంక్షేమ సంఘం డిమాండ...

## .బైండ్ల సంక్షేమ సంఘం ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాల

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



గ్రామ దేవతల పూజారులమైన బైండ్ల కుల వృత్తిదారులకు ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వాలని ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాల బైండ్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది, గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలకు చెందిన బైండ్ల కుల వృత్తిదారులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుకా మాత నూతన ఆలయంలో శుక్రవారం సమావేశమయ్యారు, ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాల బైండ్ల సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు అధ్యక్షులుగా గొట్టే రామస్వామి (వెంకటాపూర్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా సుధమల్ల సుదర్శన్ (రాజన్నపేట ) కార్యదర్శిగా బత్తుల యాదగిరి (బండ లింగంపల్లి) ప్రధాన కార్యదర్శిగా సుధామల్ల జలంధర్ (సముద్ర లింగాపూర్ ) కోశాధికారిగా గొట్టే మహేందర్, (వెంకటాపూర్ ) రైటర్ గా గొట్టే నాగర్జున ( వెంకటాపూర్ ముఖ్య సలహాదారుగా సుదమల్ల విజయ్( వెంకటాపూర్ ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా అధ్యక్షులు గొట్టే రామస్వామి ప్రధాన కార్యదర్శి సుధమెల్ల జలంధర్ మాట్లాడుతూ బైండ్ల సంక్షేమ సంఘం కొరకు ప్రభుత్వం రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు, బైండ్ల కుల వృత్తిదారులకు ఇందిరమ్మ ఇల్లు ప్రత్యేకంగా మంజూరు చేయాలని వారు కోరారు, అదేవిధంగా బైండ్ల కుల వృత్తిదారులకు పనిముట్లు ఉచితంగా ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు,

# సింగపూర్ విద్యా విధానం.. మనకు మార్గదర్శకం డా.సముద్రాల వంశీ మోహనాచార్యులు

**ధర్మారం,సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఎక్స్పోజర్ విజిట్‌లో భాగంగా సింగపూర్ విద్యా విధానాన్ని అధ్యయనం చేసే అవకాశం లభించింది. ఎడ్యుకేషన్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా ఎనిమిది రోజుల పాటు సింగపూర్‌లో పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలను సందర్శించి అక్కడి బోధన, మూల్యాంకన విధానాలను పరిశీలించామని పెద్దపల్లి జిల్లా నుంచి జిల్లా విద్యాధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డా. పి.ఎం. షేక్‌తో కలిసి ఈ పర్యటనలో పాల్గొన్నానీ రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.సముద్రాల వంశీ మోహనాచార్యులు తెలిపారు.






### విద్యార్థి సామర్థ్యానికి ప్రాధాన్యం

సింగపూర్ విద్యా విధానంలో కేవలం మార్కులకే కాకుండా సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, డిజిటల్ నైపుణ్యాలు, సహకారం, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థుల ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా వివిధ విద్యా మార్గాలను అందించడం విశేషం.

### మూల్యాంకనంలో కొత్త విధానం

'అసెస్మెంట్ ఫర్ లెర్నింగ్' ద్వారా విద్యార్థి ఎక్కడ ఇబ్బంది పడుతున్నాడో గుర్తించి బోధనా విధానాన్ని మార్చుతున్నారు. చిన్న పరీక్షలు, మౌఖిక ప్రశ్నలు, పరిశీలన, ప్రాజెక్టులు, స్వీయ-సహచర మూల్యాంకనం వంటి పద్ధతులతో నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహిస్తున్నారు. అదే సమయంలో విద్యా దశ ముగింపులో 'అసెస్మెంట్ ఆఫ్ లెర్నింగ్' ద్వారా అభ్యాస ఫలితాలను అంచనా వేస్తున్నారు.సింగపూర్ విద్యలో 'లెర్నింగ్ బై డూయింగ్'కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రయోగాలు, ప్రాజెక్టులు, గణిత ఆటలు, సామాజిక సర్వేలు, కళలు, కోడింగ్, నిజజీవిత సమస్యల పరిష్కారం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంచుతున్నారు.

### ఉపాధ్యాయుడి పాత్ర కీలకం

ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడిగా కాకుండా మార్గదర్శి, ఫెసిలిటేటర్, పరిశీలకుడు, ప్రోత్సాహకుడిగా వ్యవహరిస్తున్నారు. ఉపాధ్యాయుల పరస్పర సహకారం, సంయుక్త పాఠ్య ప్రణాళిక, విద్యార్థుల పనితీరు విశ్లేషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.సాంకేతిక, వృత్తి విద్యకు ప్రాధాన్యం డిజిటల్ విద్య,సాంకేతిక నైపుణ్యాలతో పాటు వృత్తి విద్యకు సింగపూర్‌లో గౌరవప్రదమైన స్థానం ఉంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. సాంకేతిక విద్యను ఉపాధి, ఉన్నత విద్యకు కీలక మార్గంగా అభివృద్ధి చేస్తున్నారు.

### సమగ్ర విద్య.. విద్యార్థి సంక్షేమం

ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు తగిన సహాయక సేవలు, వ్యక్తిగత అభ్యాస ప్రణాళికలు, అవసరమైన పరికరాలు అందిస్తున్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రత, కౌన్సెలింగ్, బుల్లియింగ్ నిరోధం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు.

### మన పాఠశాలలకు ఉపయోగపడే పాఠాలు

సింగపూర్ అనుభవం నుంచి భారత ప్రభుత్వ పాఠశాలలు నిరంతర మూల్యాంకనం, ప్రాయోగిక సైన్స్, గ్రంథాలయ వినియోగం, మందగమన విద్యార్థులకు ప్రత్యేక సహాయం, డిజిటల్ పౌరసత్వం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, విద్యార్థి పోర్ట్‌ఫోలియోలు, వృత్తి అవగాహన, స్థానిక సమస్యల ఆధారిత ప్రాజెక్టులను స్వీకరించవచ్చు.మొత్తంగా సింగపూర్ విద్యా విధానం చెప్పే ప్రధాన సందేశం ఒక్కటేవిద్య అంటే కేవలం పరీక్షలు, మార్కులు కాదు. బలమైన పునాది, నైపుణ్యవంతమైన ఉపాధ్యాయులు, ప్రాయోగిక అభ్యాసం, సాంకేతిక పరిజ్ఞానం, విద్యార్థి సంక్షేమం, సృజనాత్మక ఆలోచనల సమ్మేళనమే నాణ్యమైన విద్య. ఈ విధానాలను మన స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చు.

---

## అనుమతి లేని డిజె పై పోలీసుల దాడి... పరికరాలు సీజ్

### డీజే పరికరాలు, టాటా ఎస్ స్వాధీనం.. కేసు నమోదు

**కోనరావుపేట,సెప్టెంబర్.25 (ప్రజాజ్యోతి)**



నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజే సౌండ్ ఏర్పాటు చేసిన నిర్వాహకులపై కొనరావుపేట పోలీసులు గురువారం కఠిన చర్యలు తీసుకున్నారు. డీజే పరికరాలతో పాటు టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.పోలీసుల కథనం ప్రకారం, గురువారం సాయంత్రం సుమారు 3 గంటల సమయంలో కొనరావుపేట గ్రామంలో అనుమతులు లేకుండా అధిక శబ్దంతో డీజే సౌండ్ వినిపిస్తున్నట్లు విధుల్లో ఉన్న సిబ్బందికి సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, డీజే శబ్దం వల్ల రోడ్డుపై రాకపోకలకు అంతరాయం కలుగుతున్నట్లు గుర్తించారు.వెంటనే అప్రమత్తమైన పోలీసులు డీజే సౌండ్‌ను నిలిపివేయించి, వినియోగిస్తున్న డీజే పరికరాలు, ఏపీ 29 టీఏ 6445 నంబర్ గల టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. డీజే ఆపరేటర్, నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ బి రామ్మోహన్, హెచ్చరించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## కటికనపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలు

**ధర్మారం, సెప్టెంబర్ 25**

**(ప్రజాజ్యోతి న్యూస్):**




మండలంలోని కటికనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించడంతో పాటు గర్భిణులకు శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బ్లాండిన, గ్రామ సర్పంచ్ చేపూరి లచ్చయ్య ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులను, గర్భిణులను ఆశీర్వదించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్యతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సుజాత,ఏఎన్ఎం స్వరూప,అంగన్వాడి టీచర్లు ఏ.అరుణ,ఎస్. లక్ష్మి, కె.రజిత, ఆశ కార్యకర్తలు లత,సంధ్య, వార్డు సభ్యులు హేమలత, పుష్ప,సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, తల్లిదండ్రులు,బాలింతలు, గర్భిణీ స్త్రీలు,ఆయాలు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడి పాడె మోసిన సర్పంచ్, రైతుబంధు అధ్యక్షుడు

**ధర్మారం,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి న్యూస్):**

మండలంలోని ఖిలావనపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంతెన సాయిలు తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య, మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు పాకాల రాజయ్య మృతదేహానికి నివాళు లర్పించారు.అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసి,కుటుంబ సభ్యులను పరామర్శించారుమృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# డీజే వివాదంలో ఘర్షణ.. 8 మందిపై కేసు

## తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన పోలీసులు

**వీణవంక, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)**



వినాయక నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్ విషయమై రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్కల్ గ్రామంలో వినాయక నిమజ్జనం రోజుతో పాటు మరుసటి రోజు డీజే సౌండ్ విషయమై రెండు వర్గాల మధ్య వివాదం తలెత్తి పరస్పరం దాడులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సంబంధిత 8 మందిని శుక్రవారం అరెస్టు చేసి, తహశీల్దార్ (ఎంఆర్ఓ) ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు. ఇరువర్గాలకు చెందిన రవాణవేణి సాగర్, కొలిపాక రాకేష్, కొలిపాక కుమార్, రవాణవేణి సదయ్య, అంబాల రాజ్‌కుమార్, ఎల్కపల్లి రాహుల్, పూసల కుమార్, ఎల్కపల్లి రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# పోషణ అభియాన్‌లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన.. తల్లులకు అవగాహన

**కోనరావుపేట,సెప్టెంబర్.25(ప్రజాజ్యోతి)**



కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో పోషణ అభియాన్‌లో భాగంగా శుక్రవారం



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేయించిన అనంతరం పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు.గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు కనకలక్ష్మి, మాధవి, ఆశా వర్కర్ బాబాయి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# రైతు కూలీల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

## - పెద్దపల్లిలో ఏఐకేఎంఎస్ ప్రథమ జిల్లా మహాసభ నిర్వహణ

## - నూతన జిల్లా కమిటీ ఎన్నిక.. అధ్యక్షుడిగా ఎల్. భీమన్న

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి;**

రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏఐకేఎంఎస్ ప్రథమ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు కామ్రేడ్ ఎల్. భీమన్న అధ్యక్షత వహించారు.మహాసభకు ప్రారంభోపన్యాసకులుగా పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బొంకూర్ లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకొస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పి. రవీందర్ మాట్లాడుతూ.. కౌలు రైతులకు హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ పెట్టుబడి సాయం తదితర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల కోసం ప్రకటించిన సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. మహాసభలో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెల్తురు సదానందం, మంచిర్యాల జిల్లా ఐఎఫ్‌టీయూ నాయకుడు బి. సుధాకర్, ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ డి. లచ్చన్న, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కే. విశ్వనాథ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక**

-మహాసభ అనంతరం ఏఐకేఎంఎస్ పెద్దపల్లి జిల్లా నూతన




కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎల్. భీమన్న, ఉపాధ్యక్షుడిగా ఎన్. మైపాల్, ప్రధాన కార్యదర్శిగా పోచం, సహాయ కార్యదర్శిగా పి. పోశం, కోశాధికారిగా దెబ్బట రాజలింగం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, బి. చంద్రయ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణుల పిలుపు

**ముస్తాబాద్: సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):**

ఈ నెల 30వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే సభను విజయవంతం చేయాలని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్ణయించాయి. శుక్రవారం ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సభకు భారీగా తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు తమ పరిధిలో ప్రజలను సమన్వయం చేసి సభకు తరలించాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ చక్రధర్‌రెడ్డి హాజరయ్యారు. అలాగే ఆత్మ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రెడ్డి, శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు వనిత, గౌరవ సర్పంచులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,సెప్టెంబర్,25:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో దిశ నిర్దేశం చేశారు..వారు మాట్లాడుతూ గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకున్న నాయకులు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి జన సమీకరణ చేపట్టాలని, నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా చూడాలని సూచించారు. జన సమీకరణపై మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందని తెలిపారు..సిరిసిల్లలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని, తాము ఇచ్చిన మాట ప్రకారం పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు..



## సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె, వివిధ శాఖల అధికారులతో కలిసి సమావేశం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ -25 (ప్రజాజ్యోతి)**

సెప్టెంబర్ 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్నారని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించను న్నారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, భద్రతా చర్యలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరి సహకారంతోనే నిమజ్జన వేడుకలు ప్రశాంతం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ మార్గదర్శకత్వంలో నిమజ్జనం దిగ్విజయం
- అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు
- మీడియా మిత్రులకు, పుర ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన పుల్కం రాజు





**వేములవాడ,సెప్టెంబర్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడ రాజన్న పుణ్యక్షేత్రంలో వినాయక నిమజ్జన మహోత్సవం అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసిందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. శోభాయాత్ర నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి చిన్నపాటి లోటుపాట్లు తలెత్తకుండా వేడుకలను దిగ్విజయం చేసిన పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఆలయ అధికారులకు, సిబ్బందికి ఆయన శుక్రవారం ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక మార్గదర్శకత్వంతో పాటు, జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేలు అందించిన నిరంతర సహకారం, సమర్థవంతమైన పర్యవేక్షణ వల్లే వేడుకలు ప్రశాంతంగా పూర్తయ్యాయని కొనియాడారు. ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ముందస్తుగా సమీక్షలు నిర్వహించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు ఎంతో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. గుడి చెరువు, మానేరు తీర ప్రాంతాల వద్ద భక్తులకు, మండప నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ, భారీ క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, రక్షణ బారికేడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్ర మార్గాల్లో శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా రాత్రింబవళ్లు శ్రమించిన పోలీస్ యంత్రాంగానికి, ఆలయ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వినాయక నిమజ్జన వేడుకల విశేషాలను, భక్తుల సందడిని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, నిమజ్జన మహోత్సవ విజయవంతంలో కీలక పాత్ర పోషించిన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భక్తులు, గణేశ్ మండప నిర్వాహకులు, పుర ప్రజలు ప్రశాంత వాతావరణంలో బాధ్యతాయుతంగా పాల్గొని ఈ ఆధ్యాత్మిక ఉత్సవాన్ని దిగ్విజయం చేసినందుకు ప్రతి ఒక్కరికీ మున్సిపల్ పాలకవర్గం తరపున అభినందనలు తెలియజేశారు.

## యాదవ సంఘం ముఖ్య సలహాదారుగా మదన్ మోహన్

**ధర్మారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి న్యూస్):**

ధర్మారం మండల యాదవ సంఘం ముఖ్య సలహాదారుగా పత్తిపాక గ్రామానికి చెందిన మదన్ మోహన్ ను నియమించారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని యాదవ సంఘం అభివృద్ధి, ఐక్యతకు కృషి చేయడంతో పాటు సంఘం కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సేవలను వినియోగించుకోవాలని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకంపై పలువురు యాదవ సంఘం నాయకులు,సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



## పేదోడి సొంతింటి కలను నిజం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

### సర్పంచ్ అప్పల నాగభూషణం

**కోనరావుపేట,సెప్టెంబర్.25 (ప్రజాజ్యోతి)**

పేద, బడుగు, బలహీన వర్గాల సొంతింటి కలను నిజం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నాగారం సర్పంచ్ అప్పాల నాగభూషణం అన్నారు. శుక్రవారం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు కొమ్ము పూశవ్వ ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల అభ్యున్నతిని కోరే పార్టీ అని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలతో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం ముందుకు వెళ్తోందన్నారు. అనంతరం కోనరావుపేట రైతు వేదికలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి కొలనూరు పీఏసీఎస్ చైర్మన్ బొమ్మెన భాస్కర్ రావు, సర్పంచ్ నాగభూషణం నాగారం గ్రామానికి చెందిన బుర్ర అంజవ్వ, ఇక్కలదేవి ఎల్లవ్వలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉరడి గంగయ్య, సూర ప్రశాంత్, బాస రామచంద్రం, బొడ్డు రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాస జనార్దన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇళ్ల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## కనగర్తి రైతు బిడ్డకు అరుదైన గౌరవం

### సింగిల్ విండో డైరెక్టర్‌గా మహిపాల్ రెడ్డి

**కోనరావుపేట,సెప్టెంబర్.25 (ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన రావులపెల్లి మహిపాల్ రెడ్డిని గ్రామ రైతులు, యువకులు ఘనంగా సన్మానించారు. మహిపాల్ రెడ్డి ఇటీవల కోనరావుపేట సింగిల్ విండో డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు, యువకులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక శంకర్, ఉప సర్పంచ్ వంగపెల్లి శేఖర్, నాయకులు వంగపెల్లి దేవరాజు, మల్లారెడ్డి, తిరుపతి, మారుపాక రాజయ్య, రాజు, లింగం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదం చెప్పిరాదు.. అప్రమత్తతే రక్షణ







**వీణవంక , సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

తుఫాన్ ప్రభావంతో గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, మోటార్లు, స్విచ్‌బోర్డులు తదితరాలను తడి చేతులతో ముట్టుకోరాదు .గాలి, వర్షాల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడినా, చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడినా వాటిని స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు . వెంటనే సంబంధిత లైన్మన్, విద్యుత్ శాఖ అధికారులకు లేదా 1912కు సమాచారం ఇవ్వాలి. ఇళ్లలో విద్యుత్ పరికరాలు, స్విచ్‌బోర్డులు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బయట ఏర్పాటు చేసిన లైట్లు నీటికి తడవకుండా చూడాలి. చిన్నపిల్లలను విద్యుత్ పరికరాలు, స్తంభాలు, వైర్లకు దూరంగా ఉంచాలి . ఇనుప తీగలపై తడి బట్టలు ఆరేయకూడదు. వాటర్ హీటర్ ఉపయోగించే ముందు స్విచ్ ఆఫ్ చేసి, ప్లగ్ తొలగించిన తర్వాతే తాకాలని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సమయంలో డిష్ కనెక్షన్ తొలగించాలి . వర్షం పడుతున్న సమయంలో టీవీ, ఫ్రిజ్, కంప్యూటర్ వంటి విద్యుత్ పరికరాల స్విచ్‌లను ఆఫ్ చేయాలి. విద్యుత్ లైన్ కింద సెల్‌ఫోన్ మాట్లాడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలి , ముఖ్యంగా ఉరుములు, మెరుపులు, పిడుగుల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. "విద్యుత్ ప్రమాదం చెప్పిరాదు.. ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణ" తుఫాన్‌వర్షాల సమయంలో ప్రజలు విద్యుత్ భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలి.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి. నిధులు మంజూరు పట్ల హర్షం

### - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతి పల్లి గ్రామంలో. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి .ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు. రెండు కోట్ల 44 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం. హర్షించదగ్గ విషయమని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కొనియాడారు.  మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున. విప్ కు అభినందనలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన చేస్తున్న సేవలను పలువురు. కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ. వైస్ చైర్మన్ సబ్బని రాజ మల్లు. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బంగారి రమేష్. సర్పంచ్ జిన్నా రామచంద్రారెడ్డి .మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం .రావి సదానందం .మాజీ సర్పంచులు .మాదాసి సతీష్ .అ టీకం శంకర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ .ఉపసర్పంచ్ గోలి సుధాకర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ గోలిసుధాకర్ ఘనంగా జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్ కార్యాలయం ముందు .ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గోలి సుధాకర్ జన్మదిన వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య .వైస్ చైర్మన్ రాజమల్లు .కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి మునీర్ .మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీంఖాన్. సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు బంగారు రమేష్. సర్పంచ్ జిన్న రామచంద్రారెడ్డి. వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు ఉపసర్పంచులు. వార్డు సభ్యులు .కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

## - గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**భీమారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

భీమారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. రాజలింగంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించి పనుల పురోగతి, నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు చేపట్టి, వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పనుల పురోగతి, నాణ్యత, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించేలా నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ వసంత, ఇంజనీర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంను సందర్శించిన (ట్రైనీ) సబ్ కలెక్టర్ హరిణి

**రాయికల్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**







రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో గల గిరిజన గురుకుల వసతి గృహాన్ని జగిత్యాల సబ్ కలెక్టర్ కన్నం హరిణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నెలకొన్న సమస్యలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని,అలాగే వసతి గృహంలో,చుట్టూ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సంబంధిత అధికారులకు,ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు సృజ నాత్మకమైన విద్యతోపాటు,శాస్త్ర సాంకేతిక నైపుణ్యాత పెంపొందించే వివిధ రకాల కార్యక్రమాలను వివరిస్తూ,విద్యా బోధన కొనసాగిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున,గిరిధవర్ పద్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయకుడిని దర్శించుకున్న - మంత్రి అడ్లూరి



**ఎండపల్లి, సెప్టెంబరు 25, ప్రజా జ్యోతి**

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలోని ఆదర్శనగర్‌లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మంత్రి సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు.మంత్రి రాకతో మండపం వద్ద ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. ఆదర్శ యూత్ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ సంఘ రమేష్,ఉప సర్పంచ్ మెరుగు జానీ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, నాయకులు, ఆదర్శ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పల్లిమక్తలో ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

## శ్రీనివాస్ సేవలను కొనియాడిన సర్పంచ్

**కోనరావుపేట,సెప్టెంబర్.25 (ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇప్పలపల్లి శ్రీనివాస్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అంద జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల శ్రీనివాస్ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, మహేష్ ,సేవలను కూడా అభినందించారు. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత,వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్,రేగుల పద్మ పరిశరములు, జిన్నా సమత అర్జున్, గ్రామస్తులు జిన్న శ్రీకాంత్, చిద్రవేణి దేవయ్య,ఉపాధ్యాయులు, ప్రీ ప్రైమరీ టీచర్, వాలంటరీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# లింగంపల్లిఅనంతపద్మనాభ స్వామికి ప్రత్యేకపూజలు

**వేములవాడ,సెప్టెంబర్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో అనంత చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఆధ్యాత్మిక ఉత్సాహంతో వేడుకలు నిర్వహించారు. గ్రామంలో సుమారు 400 సంవత్సరాల క్రితం స్వయంభూగా వెలసిన శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ పవిత్ర సందర్భంలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని, ఆలయంలో అనంతకోటి నోములు దీపాలు ముట్టించి తమమొక్కులుచెల్లించుకున్నారు. వేడుకలకు వచ్చిన భక్తులందరి కీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు.





# జడ్పీహెచ్ఎస్ గొల్లపెల్లి పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్

**గొల్లపెల్లి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ గొల్లపెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో ఎంఇఓ మరియు ఉపాధ్యాలు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రగతిలో ఘనంగా గో విజ్ఞాన పరీక్షలు ప్రగతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ

**రాయికల్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులకు గో విజ్ఞాన పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల్లో గోవుల పట్ల అవగాహన, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, గో సంరక్షణ ప్రాధాన్యతపై జ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ పరీక్షలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గో సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, దేశీయ పశుసంపద ప్రాధాన్యత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠ్యాంశాలతో పాటు ఇటువంటి విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం, ఆసక్తి, పోటీతత్వ స్ఫూర్తి పెంపొందుతుందని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ గో సేవ ఖండ ప్రముఖ్ శ్రీ గద్దె సుమన్ పాల్గొన్నాడు.



# కొండాపూర్ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**మేడిపల్లి: సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

మేడిపల్లి మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి కె. రాము శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా విద్యాధికారి.. భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య, గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీదు, వేణుగోపాల్, సీఆర్‌పీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మంగళపల్లిలో గ్రామసభ.. అభివృద్ధి పనులపై చర్చ

- 2026-27 ప్రణాళికకు ఆమోదం..

పొలాలకు రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

**కోనరావుపేట,సెప్టెంబర్.25 (ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలంలోని మంగళపల్లి గ్రామంలో గురువారం వీబీజీ రామ్ జీ గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఉప సర్పంచ్ బి.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టే పనులు, రైతుల పొలాల్లో పనుల కల్పన, పంట పొలాలకు రహదారుల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించి ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత, ఉపాధి హామీ టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, వార్డు సభ్యులు ఉప్పుల శాంత, ఏ. జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రతిభ పురస్కారాలకు మంత్రి అడ్లూరికి ఆహ్వానం

**బుగ్గారం సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 27న ఉత్తమ ఉపాధ్యాయుల ప్రతిభ పురస్కారాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. జిల్లాలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించనున్నారు. ఈ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ట్రస్మా జగిత్యాల జిల్లా ప్రతినిధులు ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని కోరారు. మంత్రి అడ్లూరిని ఆహ్వానించిన వారిలో ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయిన్‌పల్లి శ్రీధర్‌రావు, గౌరవ అధ్యక్షుడు భోగ రవిప్రసాద్, పట్టణ కోశాధికారి కొంగల రవీందర్‌రెడ్డితో పాటు ఉమ్మడి ధర్మపురి ప్రాంతానికి చెందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రతినిధులు ఉన్నారు.



# కాంగ్రెస్ కార్యాలయ పనులను పరిశీలించిన మంత్రి

**ఎండపల్లి, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**

మండలంలోని రాజారాంపల్లిలో నిర్మిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయ పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. కార్యాలయంలో ఆఫీస్ రూమ్, వెయిటింగ్ హాల్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. దసరాలోపు పనులు పూర్తి చేసి కార్యకర్తలకు కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మద్దుల గోపాల్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ నేతలు రూప్ల నాయక్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

